# “ఆచరణాత్మక ప్రాప్యత” పై గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే

**హైదరాబాద్, మే 2024:**

ఆచరణాత్మక ప్రాప్యతపై కేంద్రీకరించి సమగ్ర డిజిటల్ పరిసరాలను సమర్థిస్తూ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ మరియు హెల్లోఎ11వై కమ్యూనిటీ సంయుక్తంగా గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే (జిఎఎడి) 2024ను నిర్వహించారు. కార్యక్రమంలో 125మందికి పైగా పాల్గొన్నవారిలో దృష్టి పునరావాస మరియు సాంకేతిక నిపుణులు, దృష్టి వైకల్యాలున్న వ్యక్తులు, వారి కుటుంబాలు, మరియు రంగంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న ఇతర నిపుణులు ఉన్నారు. అందరికీ మరింత సమగ్రమైన డిజిటల్ వాతావరణాన్ని రూపొందిచడానికి వీలుకల్పిస్తూ, మరింత అందుబాటులో ఉండగల వెబ్‌సైట్‌లు, ఈ-కామర్స్ సైట్‌లు మరియు పిడిఎఫ్ లు రూపొందించడంలో విలువైన అంతర్దృష్టులను పాల్గొన్నవారికి ఈ కార్యక్రమం అందించింది. ఇది అర్థవంతమైన సంభాషణ మరియు సహకారానికి వేదికగా ఉపయోగపడింది.

“హెల్లోఎ11వై కమ్యూనిటీ సహకారంతో ఇటువంటి విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉన్నది. నిపుణులను, వాటాదారులను ఒకచోటికి తీసుకురావడం ద్వారా మేము ప్రాప్యతగురించిన సంభాషణను ముందుకు తీసుకువెళ్లడం మరియు మరింత సమగ్ర సమాజం దిశలో స్పష్టమైన చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాము,” అన్నారు డా బ్యూలా క్రిస్టీ, నెట్వర్క్ అసోసియేట్ డైరెక్టర్ – విజన్ రీహాబిలిటేషన్, ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్. గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్‌నెస్ డే అనేది డిజిటల్ డిజైన్ మరియు అభివృద్ధి అన్ని అంశాలలో అందుబాటుకు




ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం గురించి కీలకమైన జ్ఞాపికగా పనిచేస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు అవగాహన పెంచడమే కాకుండా అందరికీ మరింత సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మించే దిశలో దృఢమైన చర్యలను ప్రేరేపిస్తాయి. కార్యక్రమంలో బారియర్ బ్రేక్, ఎపెక్స్ కోవాంటేజ్, గ్రెయిల్మేకర్ ఇన్నోవేషన్స్, హెల్లోఎ11 వై, మరియు డిజిటల్ఎ11 వై నుంచి విభిన్న వక్తలు ఉపన్యాసాలు వెలువరించారు. ప్రాప్యతపై తమ నైపుణ్యం మరియు అంతర్దృష్టులను ఈ విశిష్ట వక్తలు పంచుకున్నారు, సమగ్ర సమాజాన్ని నిర్మించడంలో లోతైన అవగాహనకు గణనీయంగా తోడ్పడ్డారు.

ఉపన్యాసాలలో ఈ క్రిందివికూడా ఉన్నాయి:

కృత్రిమ మేధస్సు (ఎఐ) ద్వారా వెబ్-ప్రాప్యతను సాధికారం చేయడం

సమీర్ ఒక యూఎక్స్ డిజైనర్ మరియు ప్రాడక్ట్ ఇన్నోవేషన్ కన్సల్టెంట్. ఆయనకు వివిధ పరిశ్రమలలో 17 సంవత్సరాల అనుభవం ఉన్నది. ఎఆర్/విఆర్ ఇంటరాక్షన్ మరియు డేటా ఎన్క్రిప్షన్లలో ఆయనకు పేటెంట్లు ఉన్నాయి. ఆయన అంతర్జాతీయంగా పురస్కారాలు పొందిన డిజైనర్ మరియు రచయిత.

షాపిఫై వెబ్‌సైట్‌లను సరిదిద్దడంలో అందుబాటు సవాళ్లను పరిష్కరించడం

షాపిఫై వెబ్‌సైట్‌ల పరంగా వెబ్ అందుబాటు సంబంధించిన క్లిష్టమైన సమస్యలను ప్రేమ్ నవాజ్ పరిశోధించారు. విభిన్న వినియోగదారుల సమూహాలు ఎదుర్కొంటున్న అడ్డంకులను అర్థం చేసుకోవడంనుంచి సమర్థవంతమైన పరిష్కార వ్యూహాలను అమలు చేయడంవరకు, పాల్గొన్నవారు ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో చేరిక సమ్మతిని నిర్ధారించడానికి విలువైన అంతర్దృష్టులు, ఆచరణాత్మక పరిష్కారాలను పొందారు.

ప్రేమ్ నవాజ్ అనుభవ సంపద ఉన్న ఒక డిజిటల్ యాక్సెసిబిలిటీ నిపుణులు. ఇంతకు మునుపు ఆయన పేపాల్ లో యాక్సెసిబిలిటీ ఇవాంజలిస్ట్ గా పనిచేసారు. యాక్సెసిబిలిటీకి ఆయన సహకారానికి ప్రపంచ డిజైన్ పురస్కారాలను అందుకున్నారు.






## కిష్టారం ఓసి సందర్శించిన తరుణ్ కత్తుల

**కొత్తగూడెం, మే28(కెరటం ప్రతినిధి)**

డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరుణ్ కత్తుల కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసిలోని ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ కండిషన్స్ గురించి సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా వారు ఎన్విరాన్మెంట్ కండిషన్స్‌ను పరిశీలించారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. వారు ఎన్విరాన్మెంట్ రికార్డులను పరిశీలించి వారు సంతృప్తి చెందినట్లుగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎన్విరాన్మెంట్ జిఎం జె.వి.ఎల్.గణపతి, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం.వి.నరసింహారావు, కొత్తగూడెం ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ నుండి రవి కిరణ్, సిహెచ్. శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ బి.రామకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమణా రావు, కిష్టారం ఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ జి.సురేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## మరోసారి మోడీ సర్కార్

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ను గెలుపు బిజెపిదే
- బిజెపిని ఆదరించిన ఓటర్లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జి.వి.కె మనోహర్

**కొత్తగూడెం, మే28(కెరటం ప్రతినిధి)**

మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తథ్యంమని, నిన్న జరిగిన నల్గొండ ,వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిదే గెలుపుని బిజెపి ఉమ్మడి ఖమ్మం మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వికె మనోహర్ అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 75 రోజులుగా బిజెపి కార్యకర్తలు, నాయకులు అవిశ్రాంతంగా పార్టీఅభ్యర్థుల గెలుపునకు కృషి చేశారని వారికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరియు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఆదరించిన ఓటర్ మహాశయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన పోరాడడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని , ప్రజల పక్షాన పోరాడాల్సిన కొత్తగూడెం ఎమ్మెల్యే కొనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం సిగ్గుచేటు అని అన్నారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన పోరాడేది బిజెపి అని ఇప్పటికే తెలంగాణ ప్రజలు గ్రహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాస్ రావు, అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు, ఖమ్మం పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు పైడిపాటి రవీందర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.